బగలాముఖీ శక్తిపీఠంలో మహా మంత్ర హవనం

మహామంత్ర హవనం చేస్తున్న వేద పండితులు

శివ్వంపేట, సెప్టెంబర్ 18: శివ్వంపేటలో బగలాముఖీ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో శక్తిపీఠంలో బుధవారం పౌర్ణమి సందర్భంగా మహామంత్ర హవనం నిర్వహించారు. అమ్మవారి ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో కార్యక్రమం చేశారు. బగలాముఖీ అమ్మవారిని పీతవర్ణ వస్త్రాలు, పీతవర్ణ పుష్పాలతో విశేషంగా అలంకరించి, బగలా అష్టోత్తర శతనామార్చనలతో హరిద్రార్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి దర్శనం కోసం ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. హైకోర్టు న్యాయవాది జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్ అన్నదానం చేశారు. సూపరింటెండెంట్ కసిని దుర్గయ్య, బగలాముఖీ ట్రస్ట్ అధికార సభ్యులు సూర్యకుమార్ గౌడ్, రిటైర్డ్ హెచ్ఎం రమణారెడ్డి, గౌడ సంఘం మండల అధ్యక్షుడు రవీందర్ గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్, హార్జా నాయక్, విశ్వశ్రీ లా ఛాంబర్స్ సీఎఓ లిఖిత, నల్లపల్లి శ్రీనివాస్, శక్తిపీఠం ప్రధాన అర్చకుడు ఆనంద్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

కౌన్సిలర్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

మెదక్ మున్సిపాలిటీ, సెప్టెంబర్ 18: మున్సిపల్ కౌన్సిలర్ జయశ్రీ మామ మహేశ్‌కుమార్(76) అనారోగ్యంతో బుధవారం మృతి చెందాడు. జయశ్రీ కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి పరామర్శించారు. ఆమె వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, కౌన్సిలర్లు జయరాజ్, ఆర్‌కె శ్రీనివాస్, కిశోర్, నాయకులు కృష్ణాగౌడ్, జుబేర్, లింగారెడ్డి, ప్రభు రెడ్డి, కిరణ్ ఉన్నారు.

రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలి

అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న రేషన్ డీలర్లు

మెదక్ మున్సిపాలిటీ, సెప్టెంబర్ 18: రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సంఘం జిల్లా అధ్యక్షుడు ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లుకు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆనంద్ కుమార్ మాట్లాడుతూ రేషన్ దుకాణాలకు గోదాంల నుంచి బియ్యం తక్కువ వస్తున్నాయని, దీనిపై చర్యలు తీసుకోవాలని కోరామన్నారు. పెండింగ్‌లో ఉన్న గన్నీ బ్యాగుల బిల్లులు ఇప్పించాలన్నారు.

మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే

ఫ్రెషర్స్ పార్టీలో విద్యార్థినులు, అధ్యాపకురాళ్లు

మెదక్ మున్సిపాలిటీ, సెప్టెంబర్ 18: విద్యార్థినులు బాగా చదువుకుని సృజనాత్మక ఆలోచనలతో భవిష్యత్తును ఉన్నతంగా మలుచుకోవాలని గిరిజన గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఉమాదేవి అన్నారు. బుధవారం కళాశాలలో ఫ్రెషర్స్ డేను ఘనంగా నిర్వహించారు. బాగా చదువుకుని గురువులు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు. విద్యార్థినులు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. జిల్లాస్థాయి అథ్లెటిక్స్‌లో ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన విద్యార్థిని అనితను అభినందించారు.

నిందితులను గుర్తించి చర్యలు తీసుకుంటాం

శివ్వంపేట, సెప్టెంబర్ 18: కొంతాన్‌పల్లిలో అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన ఘటనలో నిందితులను త్వరలోనే పట్టుకుంటామని తూప్రాన్ డీఎస్పీ వెంకట్‌రెడ్డి అన్నారు. అంబేద్కర్ విగ్రహా న్ని ఎస్సై మహిపాల్‌రెడ్డితో కలిసి బుధవారం పరిశీలించారు. డీఎస్పీ మాట్లాడుతూ ఘటనకు సంబంధించిన వివరాలన్నీ సేకరిస్తున్నామని, ఆకతాయిలను తొందరగా అరెస్ట్ చేస్తామన్నారు.

దుండగులను కఠినంగా శిక్షించాలి

నిజాంపేట, సెప్టెంబర్ 18: శివ్వంపేట మండలంలోని కొంతాన్‌పల్లిలో అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని మాల మహానాడు నిజాంపేట మండల అధ్యక్షుడు చంద్రయ్య డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా కార్యదర్శి సంజీవ్,సభ్యులు ఎల్లం, వినోద్ తదితరులు ఉన్నారు.

మాసాయిపేటలో దళితుల నిరసన

వెల్దుర్తి, సెప్టెంబర్ 18: శివ్వంపేట మండలం కొంతాన్‌పల్లిలో అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు మాసాయిపేట యాదగిరి, దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. విగ్రహాన్ని ధ్వంసం చేయడాన్ని నిరసిస్తూ మండల కేంద్రమైన మాసాయిపేటలో ఎమ్మార్పీఎస్, దళిత సంఘాల ఆధ్వర్యంలో బుధవారం అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి, విగ్రహం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. నాయకులు వినోద్, జగన్, సూరి, వెంకటేశం, శ్రీకాంత్, రామస్వామి, రాములు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం

రామాయంపేట, సెప్టెంబర్ 18: శివ్వంపేట మండలంలోని కొంతాన్‌పల్లిలో దుండగులు అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం సరికాదని అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు హెచ్చరించారు. రామాయంపేట లోని మెదక్ చౌరస్తా వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

అల్లాదుర్గం, సెప్టెంబర్ 18: తెలంగాణ ఉద్యమకారుడు టేక్మాల్ గ్రామానికి చెందిన గుమ్మడి జగన్ అనారోగ్యంతో మృతి చెందాడు. బుధవారం ఆయన కుటుంబానికి రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మఠం భిక్షపతి పరామర్శించారు. ఆ కుటుంబానికి బీఆర్ఎస్ అండగా ఉంటుందన్నారు. మాజీ ఎంపీటీసీ స్వప్న, సిద్ధయ్య, భాస్కర్, సుధాకర్ సాయిబాబా, గోవింద్ చారి, సురేశ్, సతీశ్, సలావుద్దీన్ పాల్గొన్నారు.



మెదక్ మున్సిపాలిటీ: శోభాయాత్రలో మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్

మెదక్ మున్సిపాలిటీ: వినాయకుల వద్ద పూజలు చేస్తున్న ఎమ్మెల్యే రోహిత్‌రావు, మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు

మెదక్ మున్సిపాలిటీ: వినాయక శోభాయాత్రను పరిశీలిస్తున్న ఎస్పీ ఉదయ్‌కుమార్

గణ నాయక.. సెలవిక

- గంగమ్మ చెంత చేరిన గౌరీ తనయుడు
- ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి
- ఎస్పీ ఆధ్వర్యంలో ఘనంగా శోభాయాత్ర

మెదక్ మున్సిపాలిటీ/రామాయంపేట/మెదక్ రూరల్/ సెప్టెంబర్ 18: గణనాథుడికి భక్తులు ఘనంగా వీడ్కోలు పలికారు. పదకొండు రోజులు పూజలందుకుందుకున్న వినాయకుడు గంగమ్మ ఒడికి చేరాడు. మంగళవారం అర్ధరాత్రి నుంచి ప్రారంభమైన శోభాయాత్ర బుధవారం సాయంత్రం వరకు కొనసాగింది. వినాయక నిమజ్జనాన్ని ప్రజలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించారు. కొన్ని విగ్రహాలు ఐదు రోజులకు, మరికొన్ని తొమ్మిది రోజులకు నిమజ్జనం చేశారు. జై బోలో గణేశ్ మహారాజ్‌కీ జై.. నినాదాలతో గణనాథులను నిమజ్జనానికి తీసుకెళ్తూ డప్పుచప్పుళ్లకు యువకులు నృత్యాలు చేశారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి శోభాయాత్రలో పాల్గొని గణనాథులకు ప్రత్యేక పూజలు చేశారు. ఆమె వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్ పలువురు కౌన్సిలర్లు ఉన్నారు. ఎస్పీ ఉదయ్‌కుమార్ ఆధ్వర్యంలో 200 మందికి పైగా పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటుచేశారు. రామాయంపేటలో మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్, కమిషనర్ దేవేందర్‌ల ఆధ్వర్యంలో పటిష్ట చర్యలు చేపట్టారు.

మెదక్ పట్టణంలో వినాయక శోభాయాత్రలో బ్యాండ్ భజాయిస్తున్న మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

మెదక్‌రూరల్: కోంటూరు చెరువులో గణనాథులను క్రేన్ ద్వారా నిమజ్జనం చేస్తున్న సిబ్బంది



పెద్దశంకరంపేటలో నిమజ్జనానికి తరులుతున్న వినాయకుడితో నిర్వాహకులు

మెదక్ పట్టణంలో భారీ ఊరేగింపుగా తరలివెళ్తున్న గణనాథుల శోభాయాత్ర

మెదక్ జిల్లా కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అల్పహారాన్ని ఆరగిస్తున్న ప్రజలు

మెదక్ రూరల్: నిమజ్జనం కోసం తరలివెళ్తున్న గణనాథులు

త్వరలో ఉపాధ్యాయ పోస్టుల భర్తీ: డీఈవో

రేగోడ్, సెప్టెంబర్ 18: ఉపాధ్యాయుల పోస్టుల భర్తీకి ప్రాధాన్యత ఇస్తామని డీఈవో రాధాకిషన్ బుధవారం తెలిపా రు. జిల్లాలో మొత్తం 4000 పోస్టులకు 3420 టీచర్లు పని చేస్తున్నారన్నారు. మోడల్ స్కూల్‌లో ఖాళీగా ఉన్న అవర్లీ బెస్ట్ ఉపాధ్యాయులను రెండు రోజుల్లో భర్తీచేస్తామన్నారు. అనం తరం మోడల్ స్కూల్ హాస్టల్‌ను పరిశీలించారు. హాస్టల్ దసరా వరకు ప్రారంభిస్తామన్నారు. ఆయన వెంట సెక్టోరియల్ ఆఫీసర్ సుదర్శన, ఎంఈవో బుచ్యానాయక్, కేజీబీవీ ఆఫీసర్ స్వయంప్రభ, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రవీణ ఉన్నారు.

విద్యార్థుల క్రీడల్లో రాణించాలి

పెద్దశంకరంపేట, సెప్టెంబర్ 18: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని డీఈవో అన్నారు. పెద్దశంకరంపేట లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎస్‌జీఎఫ్ మండల క్రీడా పోటీలను ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుం

రేగోడ్: కస్తూర్బా పాఠశాల రికార్డులు పరిశీలిస్తున్న డీఈవో రాధాకిషన్

పెద్దశంకరంపేట: ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న డీఈవో రాధాకిషన్

దన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికితీయాలన్నారు. మండల, జిల్లా స్థాయిలో విద్యార్థులు రాణించాలన్నారు. బాలికల ఉన్నత పాఠశాలలో మండల స్థాయి 11 మంది ఉత్తమ ఉపాధ్యాయులను డీఈవో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈవో బుచ్చా నాయక్,పీఆర్టీయూ గౌరవ అధ్యక్షుడు రామచంద్రాచారి, నోడల్ అధికారి వెంకటేశం, హెచ్ఎంలు విఠల్, రాజేశ్వర్‌రావు, విజయ్‌కుమార్ ఉన్నారు.

ఓటరు జాబితాలో అభ్యంతరాలు తెలుపాలి

అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

- అంగన్‌వాడీ కేంద్రాలు కమ‌శిక్షణకు ప్రతిరూపాలు
- కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్, సెప్టెంబర్ 18 (నమస్తే తెలంగాణ): వార్డుల డ్రాఫ్ట్ ఓటరు జాబితాను రూపొందించి, పంచాయతీ కార్యాలయాల్లో ప్రదర్శించిన జాబితాలో అభ్యంతరాలు ఉంటే తెలుపాలని కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. బుధవారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో డీపీవో యాదయ్యతో కలిసి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల తరువాత మండలాల డ్రాఫ్ట్ ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు జరగొచ్చన్నారు.

పాపన్నపేటలో..

పాపన్నపేట, సెప్టెంబర్ 18: అంగన్‌వాడీ కేంద్రాలు విద్యాభివృద్ధికి, క్రమశిక్షణకు ప్రతిరూపాలని కలెక్టర్ అన్నారు. మండలంలోని ఎంకేపల్లి అంగన్‌వాడీ కేంద్రాన్ని, ప్రాథమికోన్నత పాఠశాలను తనిఖీ చేశారు. అంగన్‌వాడీ టీచర్ పనితీరు మెచ్చుకుని, సన్మానించారు. అంగన్‌వాడీ కేంద్రాలతో పోషకాహారం అందించడం, విద్యాబోధనలో ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. అనంతరం గ్రామంలోని పరిసరాలను పరిశీలించారు. ఆయన వెంట డీపీవో యాదయ్య ఉన్నారు.

విజేతలకు బహుమతులు అందజేత



విజేతలకు బహుమతులను ప్రదానం చేస్తున్న మండల్ నోడల్ ఆఫీసర్ తారాసింగ్

నర్సాపూర్, సెప్టెంబర్ 18: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండల స్థాయి క్రీడలు నర్సాపూర్‌లోని అల్లూరి సీతారామరాజు గిరిజన గురుకుల పాఠశాలలో ఎంఈవో బుచ్చానాయక్ ఆధ్వర్యంలో నిర్వహిస్తుంచారు. ఈ క్రీడల్లో విజేతలకు బుధవారం మండల్ నోడల్ ఆఫీసర్ తారాసింగ్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎంలు చంద్రశేఖర్, విఠల్, పీఆర్‌టీయూ మండల ప్రధాన కార్యదర్శి సామ్యానాయక్, యూటీఎఫ్ అధ్యక్షుడు రవి, పీఈటీ ఆంజనేయులు, శ్రీకాంత్‌గౌడ్ పాల్గొన్నారు.

భిక్షాటన చేస్తే చైల్డ్‌హోంకు తరలిస్తాం

రామాయంపేట, సెప్టెంబర్ 18: భిక్షాటన చేస్తే చైల్డ్ హోంకు తరలిస్తామని చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది మధుకర్ తెలిపారు. రామాయంపేట బస్టాండులో భిక్షాటన చేస్తున్న తల్లీ బిడ్డలను బుధవారం 1098 హె ల్ప్ లైన్‌కు ఫోన్ చేసి మెదక్ కేంద్రానికి తరలించారు. భిక్షాటన చేసిన వారిని కలెక్టర్ ఎదుట ప్రవేశ పెట్టి చైల్డ్‌హోంకు పంపిస్తామన్నారు.

కొల్చారం: రాంపూర్‌లో నాటిన మొక్కలను పరిశీలిస్తున్న డీఆర్డీవో శ్రీనివాసరావు

ప్రతిఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి

కొల్చారం, సెప్టెంబర్ 18: ప్రతిఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని డీఆర్డీవో శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని రాంపూర్‌లో నా మొక్క నా బాధ్యత కార్యక్రమాన్ని బుధవారం ఆయన సందర్శించారు. గ్రామంలోని మహిళా సంఘాల సభ్యులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి వ్యక్తి తమ స్థలాల్లో మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. డీఆర్డీఏ, ఐకేపీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణవేణి, ఏపీవో మహిపాల్‌రెడ్డి, ఏపీఎం సుసిల్వ, పంచాయతీ సెక్రటరీ విఠల్ పాల్గొన్నారు.

మహిళలు మహారాణులుగా ఎదగాలి

పాపన్నపేట, సెప్టెంబర్18: మహిళలు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా ఎదిగి మహారాణులు కావాలని డీఆర్డీఏ పీడీ అన్నారు. మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు భవానీ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. 2023-24ఆర్థిక సంవత్సరంలో ప్రతిభ కనబర్చిన సంఘాలకు డీఆర్డీఏ పీడీ ప్రశంసా పత్రాలు అందజేశారు. ప్రతి సభ్యురాలు ఒక మొక్క నాటి, దాన్ని మూడేండ్లు పోషించేలా బాధ్యత తీసుకోవాలని తీర్మానించారు. కార్యక్రమం లో ఎంపీడీవో విష్ణువర్ధన్‌రెడ్డి ఎమ్మార్వో సతీశ్ ఉన్నారు.

పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి

డి.ధర్మారంలో వైద్యురాలితో మాట్లాడుతున్న జిల్లా వైద్యాధికారి శ్రీరాం

- జిల్లా వైద్యాధికారి శ్రీరాం

రామాయంపేట, సెప్టెంబర్ 18: పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా వైద్యాధికారి శ్రీరాం తెలిపారు. డి.ధర్మారం పీహెచ్‌సీలో జిల్లా వైద్యాధికారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామంలో మినీ ట్యాంకులు, మురుగు కాల్వలు, పరిశుభ్రంగా ఉండాలని, ఆరోగ్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశవర్కర్లను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య సిబ్బంది గ్రామాల్లోని ఆరోగ్య స్థితిగతులను తెలుసుకోవాలన్నారు. పీహెచ్‌సీని శుభ్రంగా ఉంచాలని, దీంతో చికున్‌గున్యా, మలేరియా తదితర సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందవని అన్నారు. ఆయన వెంట వైద్యురాలు హరిప్రియ ఉన్నారు.

బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు మృతి

శివ్వంపేట, సెప్టెంబర్ 18 : దొంతి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు పిట్ల సత్యనారాయణ బుధవారం మృతి చెందారు. నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అంజనేయులు గౌడ్, జడ్పీ మాజీ ప్రణాళిక సంఘం సభ్యుడు మహేశ్‌గుప్తా, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమణగౌడ్ నివాళులర్పించారు.

డిగ్రీ కళాశాలలో గెస్టు లెక్చరర్ పోస్టులు

రామాయంపేట, సెప్టెంబర్ 18: రామాయంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గెస్టు లెక్చరర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయని ప్రిన్సిపల్ హుస్సేన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 20న ఇంటర్వ్యూలు ఉంటాయని పేర్కొన్నారు. కంప్యూటర్ సైన్స్ విభాగంలో 1, గణితంలో 1, భౌతిక శాస్త్రంలో 1 పోస్టు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు.

మోడల్ స్కూల్‌లో టీచర్ పోస్టులకు దరఖాస్తులు

నర్సాపూర్, సెప్టెంబర్ 18: మండలంలోని జక్కపల్లి గ్రామంలో గల తెలంగాణ మోడల్ స్కూల్‌లో ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఫరానా ప్రకటనలో తెలిపారు. పీజీటీ తెలుగు 2, టీజీటీ ఇంగ్లిష్, హిందీ ఖాళీలుగా ఉన్నాయని పేర్కొన్నారు. పీజీటీకి డిగ్రీ, బీఈడీ, టీజీటీకి డిగ్రీ విద్యార్థతలు ఉండాలని సూచించారు. ఈ ఖాళీలను హార్డ్ పద్ధతిలో తీసుకొనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 20వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

25న భూముల వేలం

నర్సాపూర్, సెప్టెంబర్ 18: నర్సాపూర్ పట్టణానికి చెందిన పైడి శ్రీధర్‌గుప్తాకు చెందిన స్థిరాస్తులను ఈ నెల 25న వేలం వేయనున్నట్లు తహసీల్దార్ శ్రీనివాస్ ప్రకటనలో తెలిపారు. రెవెన్యూ బకాయిలు రూ. 47,17,36,860 చెల్లించాల్సి ఉన్నందున, అతడి భూములను ఫిబ్రవరిలో వేలం వేశారు. వేలంలో అత్యధిక ధరకు పాడిన రామావత్ జగన్, అనంతారం చంద్రమోహన్, వి.శ్రీనివాస్‌రెడ్డి, జి.వేణుకుమార్ సకాలంలో బకాయి చెల్లించనందున తిరిగి ఈ నెల 25న ఆ భూములను వేలం వేయనున్నారు. అత్యధిక బిడ్ నమోదు చేసి సకాలంలో మొత్తం చెల్లించిన వారికి ఆస్తులు చెందుతాయని తహసీల్దార్ తెలిపారు. ఈ వేలం నర్సాపూర్ తహసిల్ కార్యాలయంలో జరుగుతుందన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

రామాయంపేట, సెప్టెంబర్ 18: మృతి చెందిన మాజీ వార్డు సభ్యుడు కోనపురం వెంకటి కుటుంబాన్ని మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్ బుధవారం పరామర్శించి రూ.3 వేలు అందజేశారు. కౌన్సిలర్ గజవాడ నాగరాజు రూ.3వేలు, ఏఎంసీ మాజీ చైర్మన్ సరాఫ్ యాదగిరి, కాంగ్రెస్ కౌన్సిలర్ దేమె యాదగిరి రూ.5వేల ఆర్థిక సాయాన్ని బాధిత కుటుంబానికి అందజేశారు. వారితో బాదె చంద్రం, పుట్టి యాదగిరి, అల్లాడి వెంకటి, చిలుక స్వామి, ఇమామ్, నరేశ్ ఉన్నారు.

మండల సమాఖ్య ఆధ్వర్యంలో 16వ వార్షికోత్సవం

అల్లాదుర్గం, సెప్టెంబర్ 18 : మండల సమాఖ్య సమావేశం ఆధ్వర్యంలో 16వ వార్షికోత్సవ మహోసభను బుధవారం నిర్వహించారు. ఏడాది ఆదాయ అభివృద్ధిపై, బ్యాంకు లింకేజీ శ్రీనిధి గురించి డీపీఎం మోహన్ వివరించారు. ఎంపీడీవో, బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ అభివృద్ధి రుణాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సీజనల్ వ్యాధుల గురించి డాక్టర్ అశ్విని అవగాహన కల్పించారు.

ప్రతి సోమవారం ప్రజావాణి

వెల్దుర్తి, సెప్టెంబర్ 18: తహసీల్ కార్యాలయాల్లో ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహించనున్నట్లు వెల్దుర్తి, మాసాయిపేట తహసీల్దార్లు కృష్ణ, జ్ఞానజ్యోతి బుధవారం ప్రకటనలో తెలిపారు. మండలాల పరిధిలోని రైతులు, ప్రజలు తమ సమస్యలపై ప్రజావాణిలో దరఖాస్తులు అందించాలని సూచించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073. NT-331771-All

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న, లేదా చేసుకుంటున్న క్లయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయునదేమనగా, నా క్లయింట్ శ్రీపతి నర్సిరెడ్డి తండ్రి శ్రీపతి రామచంద్ర రెడ్డి, నివాసం: మచ్చ బొల్లారం, ప్రేమ్‌నగర్, మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా వారు నర్సంపల్లి (గ్రా), తూప్రాన్ మండలం, మెదక్ జిల్లా వద్ద గల సర్వే నెం.56/ఇ/1 మరియు 56/ఆ/2లో ఎక.1.00 గుంటలు విస్తీర్ణపు వ్యవసాయ భూమిని దాని నమోదిత యజమాని శ్రీ హేమ భిక్షపతి తండ్రి హెచ్. లక్ష్మయ్య, నివాసం: నర్సంపల్లి గ్రామం వారి నుండి కొనుగోలు చేయుటకు సిద్ధంగా ఉనారు. మరియు అమ్మకం ప్రతిఫలంలో భాగంగా బయానాగా కొంత మొత్తాన్ని చెల్లించారు మరియు అతని పేరున రిజిస్టర్డ్ సేల్ డీడ్ పొందుటకు సిద్ధంగా ఉన్నారు, అందువల్ల ఎవరేని వ్యక్తి లేదా వ్యక్తులు సదరు ఆస్తిపై ఏదేని లీగల్ హక్కు, టైటిల్ లేదా క్లెయిం ఉన్నచో 7 రోజులలోగా సంబంధిత డాక్యుమెంట్లతో దిగువ సంతకందారును సంప్రదించవచ్చును, లేనిచో నా క్లయింట్లు సదరు లావాదేవీలతో ముందుకు సాగుతారు మరియు ఆతరువాత ఎలాంటి క్లెయింలు అనుమతించబడవు.

సం/- పి.పవన్ కుమార్, అడ్వకేట్
B.A. L.L.M, Merc.Law
G2, గ్రౌండ్ ఫ్లోర్, గణేష్ నిలయం, మేడ్చల్ సివిల్ కోర్ట్స్ కాంప్లెక్స్ ప్రక్కన, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, సెల్ నెం.9948291871.